మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శుక్రవారం FRIDAY 9.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 45 ‖ వెల (Price) రూ.6.50 | గరుడ పంచమి




## వినేశ్ వీడ్కోలు

రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ రెజ్లర్

'కుస్తీ గెలిచింది నేను ఓడిపోయాను' అంటూ భావోద్వేగ ట్వీట్ › 14

ఫోగాట్ కేసుపై నేడు సీఏఎస్ విచారణ



## చక్ దే ఇండియా

పారిస్‌లో భారత్ హాకీ కాంస్య కాంతులు › 14

స్పెయిన్‌పై చిరస్మరణీయ గెలుపు

కెరీర్‌కు గోల్‌కీపర్ శ్రీజేశ్ వీడ్కోలు

శుక్రవారం, సూర్యోదయం: 5-58, సూర్యాస్తమయం: 6-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 3-15 వరకు. నక్షత్రం: హస్త రాత్రి 2-45 వరకు. వర్జ్యం: ఉదయం 9-05 నుంచి ఉదయం 10-54 వరకు. రాహుకాలం: ఉదయం 10-45 నుంచి పగలు 12-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం పగలు 12-46 నుంచి పగలు 1-38 వరకు. అమృతకాలం: రాత్రి 7-56 నుంచి రాత్రి 9-45 వరకు.

# భట్టి అబద్ధం

## సుంకిశాల వైఫల్యాన్ని బీఆర్‌ఎస్‌పైకి నెట్టేసే యత్నం



సుంకిశాల ప్రాజెక్టుకు సంబంధించి 11.6.2021న బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఒప్పందం జరిగింది. 2022లో పనులు మొదలుపెట్టారు. జూలై 2, 2023 నాడు ఆ వాల్ నిర్మాణం జరిగింది. కట్టించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే. సాగర్‌లోకి నీళ్లొచ్చాయట.. కూలిందట! సాగర్‌లోకి నీళ్లు రాకుంటే ఏమొస్తయ్!.. సాగర్ కట్టిందే నీళ్ల కోసం! ఆ నీళ్ల నుంచే కదా పంపుహౌస్ ద్వారా నీళ్లు తెచ్చుకుందామని కట్టుకున్నది. అవన్నీ దృష్టిలో పెట్టుకొనే కదా కట్టాల్సింది. డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీనిద్వారా అర్థమవుతున్నది. మీ పాలన, మీ పర్యవేక్షణ ఎలా ఉన్నాయో తెలుస్తున్నది. - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## అసలేం జరిగిందంటే..

- కాంగ్రెస్ హయాంలోనే పదిరోజుల క్రితమే గేటు ఏర్పాటు
- టైబీమ్ కాకముందే, జూలైలోనే మిడిల్ టన్నెల్ తెరిచే ప్లాన్
- కర్నూల్ నుంచి యంత్రాన్ని తెప్పించి హడావుడిగా పనులు
- కృష్ణాకు భారీ వరద వస్తున్నట్టు లెక్కలున్నా రాదనుకున్నారట!
- సీనియర్ ఇంజినీర్లు వద్దన్నా వినిపించుకోని జలమండలి
- కరువైన ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. ప్రమాదానికి కారణాలివే

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 8 (నమస్తే తెలంగాణ): కొందరు సీనియర్ ఇంజినీర్లు వద్దని వారించినప్పటికీ జలమండలి ఇంజినీర్లు వినకుండా హడావుడిగా టన్నెల్ ఓపెన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సొరంగంలో తవ్వని భాగాన్ని తొలగించేందుకు యంత్రం లేకున్నా హడావుడిగా కర్నూల్ నుంచి తెప్పించి మరీ ఓపెన్ చేసినట్టు తెలిసింది. దీంతో నాగార్జునసాగర్‌లోకి వచ్చే భారీ › 2వ పేజీలో

షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీస్ స్టేషన్‌లో ఖాకీల దౌర్జన్యం ఘటన అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పుడే జరిగింది. కానీ వారం రోజులపాటు ప్రభుత్వం బయటపెట్టలేదు. దాని గురించి మాట మాట్లాడలేదు. సుంకిశాల ప్రమాదం కూడా ఆగస్టు 1నే జరిగింది. దీన్నీ ప్రభుత్వం వెల్లడించలేదు. అంటే సభలో తమకు ఇబ్బంది కలుగుతుందని అనుకున్న అంశాలను దాచేయడానికి ప్రయత్నించింది. తర్వాత అవి బయటపడటంతో ఉక్కిరిబిక్కిరై సాకులు వెతికే పనిలో పడింది.



## నీరు పల్లం.. నిజం తేటతెల్లం

సకల పాపాలకు కారణం అతడే అన్నట్టుగా ఉన్నది బీఆర్‌ఎస్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి. ఏదైనా తప్పు జరిగిందా... అది బీఆర్‌ఎస్ పదేండ్ల పాలన పాపం! పదేండ్లలో ఏదైనా మంచి జరిగిందా.. అది పదేండ్ల కిందున్న కాంగ్రెస్ లేదా చంద్రబాబు ప్రభుత్వాల గొప్పతనం లేదా ఇప్పటి రేవంత్ సర్కార్ ఘనత.

పైనుంచి లెక్కలు అందుబాటులో ఉన్నా, కృష్ణానదిలో ప్రవాహాన్ని ఊహించలేక, సాగర్‌లో వరదను అంచనా వేయలేక, గేటుకు టైబీమ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయో లేదో చూసుకునే పర్యవేక్షణ లేక, పట్టించుకునే నాథుడులేక, సొరంగాన్ని ఎప్పుడు తెరవాలన్న తెలివిలేక, తప్పు మీద తప్పు చేసి, ఆ తప్పు ఎక్కడ అసెంబ్లీ దృష్టికి వస్తుందో అని వారంరోజులు దాచేసి, మసిబూసి మారేడుకాయ చేసిన రేవంత్ ప్రభుత్వం.. అసలు విషయాన్ని 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తేగానే తత్తరపడి, బిత్తరపోయి ఇదంతా బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్లే అనే పాతపాట అందుకున్నది.

సుంకిశాల కూలిపోవడం బీఆర్‌ఎస్ సర్కారు పాపమే అయితే వారం రోజులపాటు ఈ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదు? సుంకిశాల తప్పుడు డిజైనే అయితే 8 నెలలుగా పరిపాలన చేసినవారు, దానిమీద సమీక్ష జరిపి పనులెందుకు ఆపలేదు? సుంకిశాల పనులు నాసిరకమే అయితే గత సీజన్‌లో వచ్చిన సాగర్ వరదకు ఎందుకు కొట్టుకుపోలేదు? సుంకిశాల కూలిపోవడం బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్వాకమే అయితే కాళేశ్వరానికి తీసుకుపోయినట్టు వారానికో మీడియా బృందాన్ని ఎందుకు తీసుకుపోలేదు? హెలికాప్టర్‌లో రాహుల్ గాంధీని ఎందుకు రప్పించలేదు? ఇవన్నీ చేయకుండా ఆ వీడియో ఎవరుతీశారు? ఎవరు నమస్తే తెలంగాణకు ఇచ్చారని బెదిరింపులకు ఎందుకు దిగుతున్నట్టు? **వీటన్నిటిని బట్టి చూస్తే అర్థమవుతున్నది ఏమిటి? సుంకిశాల పాపం కచ్చితంగా కాంగ్రెస్ సర్కారుదే.**

# జలమండలి చెప్పిన అసలు నిజం

- మిడిల్ టన్నెల్ గేటును పదిరోజుల క్రితమే బిగించాం
- టైబీమ్ నిర్మాణం జరుగుతుండగానే సొరంగం తెరిచివేత
- సాగర్‌కు వరద అలస్యంగా వస్తుందని అనుకున్నాం
- ఇంత ప్రవాహాన్ని ఊహించకపోవడం వల్లే ప్రమాదం
- సుంకిశాలపై విచారణ కమిటీ.. వాటర్‌బోర్డు వివరణ

- సైడ్‌వాల్ పునఃనిర్మాణానికి 20 కోట్ల రూపాయల ఖర్చు
- ఖర్చు నిర్మాణ సంస్థదే..
- పనులు రెండు నెలలు ఆలస్యమవుతాయి

వచ్చే వేసవిలోగా నీరు అందించాలనే ఉద్దేశంతో మిడిల్ టన్నెల్ పూర్తి చేయడానికి ఏజెన్సీ నిర్ణయం తీసుకున్నది. దీని ప్రకారం వారు సంప్ వైపు టన్నెల్‌పై గేటును ఏర్పాటు చేశారు. (అంటే గేటు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్నది స్పష్టం) రిజర్వాయర్ వైపు ఉన్న మట్టిని తొలగించారు. (అంటే గోడ కూలడానికి అసలు కారణం ఇదే. నాసిరకం నిర్మాణం కాదు). అదే సమయంలో సివిల్ వర్క్స్ బృందాలే సైడ్‌వాల్స్ మధ్య.. టై బీమ్ కనెక్టివిటీని కాస్టింగ్ చేసే పనిలో ఉన్నాయి. (అంటే ఈ పని పూర్తి కాకముందే సొరంగం ఓపెన్ చేశారు. దీంతో గేటుకు సపోర్ట్ సరిగా లేక కొట్టుకుపోయిందన్నమాట).

రిజర్వాయర్‌కు వరద ఆలస్యంగా వస్తుందని, ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి మధ్య టన్నెల్ స్థాయికి లెవల్ పెరుగుతుందని ఏజెన్సీ భావించింది (అంటే వరద భారీగా వస్తున్నదని లెక్కలు సూచిస్తున్నా, లేటుగా వస్తుందని ఎలా అనుకున్నారు? అంటే తప్పుడు అంచనాయే ప్రమాదానికి కారణం). ఆగస్టు చివరినాటికి అవసరమైన టై బీమ్‌లను పూర్తిచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో మిడిల్ టన్నెల్ కోసం గేట్ ఫిక్సింగ్ పనులు చేపట్టారు.

జూలై 29, 30, 31 తేదీల్లో గేటు బిగింపు పనులు జరిగాయి. ఇదే సమయంలో నాగార్జునసాగర్‌కు ఒక్కసారిగా భారీ ప్రవాహం పెరిగింది. దాదాపు 3.50 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో నాగార్జునసాగర్ రిజర్వాయర్ వద్ద అకస్మాత్తుగా బ్యాక్ క్లోజ్ వేవ్ యాక్షన్ పెరిగి నీళ్లు టన్నెల్‌లోకి వచ్చాయి. దీంతో టన్నెల్ గేటు ధ్వంసమై.. దానికి అనుసంధానంగా ఉన్న సైడ్‌వాల్ కూలిపోయింది. (అంటే టై బీమ్ పూర్తి కాకముందే సొరంగం ఓపెన్ చేయడమే అసలు ప్రమాదానికి కారణం అన్నమాట). ఇదంతా ఐదు నిమిషాల స్వల్ప వ్యవధిలోనే జరిగింది. రిజర్వాయర్ సంపు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండిపోయింది. - సుంకిశాల ప్రమాదంపై జలమండలి ప్రకటన

## దాచెయ్.. దబాయించెయ్!

- 'సుంకిశాల'పై ఇరకాటంలో కాంగ్రెస్.. బీఆర్‌ఎస్ సర్కార్‌పై నెట్టేసే కుట్ర
- వేళ్లన్నీ రేవంత్ ప్రభుత్వం వైపే.. వైఫల్యాన్ని దాచి గత పాలనపై నిందలు
- నాడు మేడిగడ్డ ఘటనపై గంటల్లోనే స్పందించిన కేసీఆర్ ప్రభుత్వం
- సుంకిశాల ఘటనను వారం రోజులపాటు దాచిన కాంగ్రెస్ సర్కార్ › 2

# తమ్ముడి కంపెనీతో ఒప్పందం తప్పెట్లయితది?

## అధికారిక మీటింగ్‌లో రేవంత్ అన్న తిరుపతిరెడ్డి బరాబర్ కూర్చుంటడు

ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ › 10




## సర్కారుకు 'స్వచ్ఛ' సెగ!

పెట్టుబడులపై అనుమానాలు.. ప్రభుత్వం ఆపసోపాలు

ఐఏఎస్ అధికారులతో వివరణ ఇప్పిస్తున్న రేవంత్ సర్కార్

'తమ్ముడి పెట్టుబడి'పై నెట్టింట్లో నమస్తే కథనం వైరల్ › 10





## బీర్ల ధరలు భారీగా పెంపు? › 12

15-20 శాతం పెరిగే అవకాశం!

పెంపుపై ఎక్సైజ్ కమిటీ తర్జన భర్జన

నిమజ్జనం రోజు నుంచే కొత్త రేట్లు?

## మాకెందుకు మాఫీ కాలే..?

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లిని నిలదీసిన రైతులు

బ్యాంకర్లు, అధికారులు పట్టించుకుంటలేరని ఆవేదన › 5

## వక్ఫ్ ఆస్తుల్లో కేంద్రం జోక్యం! › 7

బోర్డుల్లో ముస్లిమేతరులకు చోటు

భూములపై కలెక్టర్‌దే నిర్ణయం

వక్ఫ్ చట్ట సవరణకు ప్రతిపాదనలు

విపక్షాల ఒత్తిడి.. బిల్లు జేపీసీకి!